**VISAKHA GOVT. DEGREE & P.G. COLLEGE for WOMEN**

# EVENT ORGANIZED REPORT

## (2019-2020)

| | |
|---|---|
| **Name of Department** | Mathematics |
| **Name of Event Organized** | National Women's equality day |
| **Title of the Event** | National Women's equality day |
| **Date of Event Organized** | 26-08-2019 |
| **Name of the coordinator of the Event** | Smt.P.Mangamma |
| **Class of the Participant** | B.Sc, B Com, BA |
| **No. of Participant (Student +Staff)** | 400 |
| **Name of the Expert with designation** | Smt. D. Seshu Kumari, CI., |
| **Contact number & Address of the Expert** | ------ |
| **Objective of the Event** | When Women gain an education, they also gain a voice and a hand in their own futures. They achieve the ability read their rights, to understand and lobby for always to protect them. When women learn to read and earn educations, it improves the opportunity for equality the world over. |

| | |
|---|---|
| **Description of the event** | Women's equality day is celebrated on 26th august every year to commemorate the 1920 adoption of 19th Amendment the right of women to vote in United States. This day also generate an idea of equality between men and women. It is an annual event in the United States. It was first celebrated in 1973 and is proclaimed each year by United States of America President. This day is declared as holiday in United states |
| **Outcome of the Event** | Achieving gender equality worldwide will create an incredible impact on health and development of all nations. Empowering women and promoting gender equality is crucial to accelerating sustainable development. August 26th will be remembered as one of the great days in the history of women of the world and in the history of this republic. |

VISAKHA GOVT. DEGREE & P.G. COLLEGE for WOMEN

# EVENT ORGANIZED REPORT

**(2019-2020)**

## Photo gallery



**Essay Writing Competition**




**Elocution**




**Speech by the guest of Honour Smt.D.Seshu Kumari, CI.,**




**Felicitation to guest of Honour Smt.D.Seshu Kumari, CI.,**

# ఘనంగా మహిళా సమానత్వ దినోత్సవం

**డాబాగార్డెన్స్:** విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించారు. కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీవీ రమణా రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అవకాశాలు అందిపుచ్చుకోవడాన్ని అభినందించారు. ఎక్సైజ్ సీఐ డి.శేషుకుమారి మాట్లాడుతూ నేటి మహిళలు బహుముఖ ప్రజ్ఞాశాలురుగా కొనియాడారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు పి.ధనలక్ష్మీ, వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ పి.మంగమ్మ మాట్లాడుతూ వేద కాలం నాటి స్త్రీ సమానత్వం గూర్చి వివరించారు. విద్యార్థినులు జీవితంలో ఎదురవుతున్న సమస్యలు సవాళ్లుగా స్వీకరించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు. మదర్‌థెరిసా వంటి మహిళా మూర్తుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఆర్.కిరణ్మయి, సీహెచ్ లక్ష్మి పాల్గొన్నారు.



**మహిళా మూర్తుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న రమణారెడ్డి, శేషుకుమారి**

సాక్షి Tue, 27 August 2019
https://epaper.sakshi.com/c/42905352

Paper Clipping

## విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మినీ జాబ్‌మేళా

**అల్లిపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త**

విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల మరియు కౌశల్ గోదావరి వికాస ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ఈనెల 30వ తేదీన మినీ జాబ్‌మెళా నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ శోభారాణి తెలిపారు. ఈ జాబ్‌మేళా ప్రముఖ కంపెనీలైన ఆర్ఎస్ఎంఐపిఎల్ (ఫాక్స్‌కాన్) సంస్థలో మొ బైల్ టెక్నిషయిన్ ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థలో లోడర్స్ డ్రైవర్స్ ఎంఎస్‌సి, హోండాయ్ మొబిస్, హోండాయ్ గ్లోవిస్ ఇంజి ఆటో కాంపోనెంట్స్ సుంగో కె.ఎస్.హెచ్, సియోన్ ఎస్.వి.హెచ్ ఫరేషియా సంస్థల్లో టెక్నాషియన్ ఉద్యోగాలకు ఇంటర్యూలు జరుగుతున్నాయి. దీనికి 10వ తరగతి ఇంటర్ డిగ్రీ, డిప్లొమో,ఐ.టి.ఐ (ఆల్‌ట్రేడ్స్) బి.టెక్ ఉత్తీర్ణులైన 18నుంచి 30 సంవత్సరాలోపు వయసు ఉన్న అభ్యర్థులు అర్హులు వీరికి నెలకు రూ. 9వేల నుంచి 16వేల రూపాయిలు వరకు జీతం, ఉచిత భోజనం వసతి మరియు రవాణా సౌకర్యం సంబంధిత ఉద్యోగులను బట్టి ఇవ్వబడునని తెలిపారు.

ఆసక్తి గల నిరుద్యోగ యువతీయువకులందరూ ఈ నెల 30వ తేదీ శుక్రవారం విశాఖపట్నం విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉదయం 9గంటలకు తమ బయోడేటా సర్టిఫికేట్స్ జెరాక్స్, ఆధార్ జెరాక్స్ కాపీలతో హాజరుకావాలని తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవం

**అల్లిపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త**



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో సోమవారం మహిళా సమానత్వ దినోత్సవం అధ్యాపకులు విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు డా.పి.వి రమణారెడ్డి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా అవకాశాలను అందిపుచ్చుకోవటాన్ని అభినందించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎక్సైజ్, సిఐ డి.శేషుకుమారి మాట్లాడుతూ నేటి మహిళలను బహుముఖ ప్రజ్ఞాశాలురుగా కొనియాడారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు పి.ధనలక్ష్మీ మాట్లాడుతూ వేదకాలం నాటి స్త్రీ సమానత్వం గురించి వివరించారు. వుమెన్ ఎన్‌పవర్‌మెంట్ సెల్ కన్వీనర్ పి.మంగమ్మ మాట్లాడుతూ నేటి విద్యార్థినులు జీవితంలో ఎదురైన సమస్యలను సవాళ్ళగా స్వీకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.కిరణ్మయి, సిహెచ్ లక్ష్మి, వెంకటమ్మ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం వార్త Tue, 27 August 2019
https://epaper.vaartha.com/c/42904335

PRINCIPAL
Visakha Govt. Degree College (W)
VISAKHAPATNAM - 20

**Coordinator** **Principal**

# VISAKHA GOVT.DEGREECOLLEGE for WOMEN

VISAKHA GOVT.DEGREECOLLEGE for WOMEN

**PLANTATION PROGRAMS IN VANAMAHOTSVAM 2019**

దక్షిణ విశాఖ

విశాఖ సిటీ । శనివారం । జూలై । 6 । 2019 సాక్షి

## ఘనంగా వన మహోత్సవం

**డాబాగార్డెన్స్:** వన మహోత్సవంలో భాగంగా నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు శుక్రవారం పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు-1, 2, 3 విభాగాలు, బోటనీ విభాగం, గ్రీన్‌క్లబ్ సంయుక్తంగా కళాశాల దత్తత ప్రాంతాలైన కృష్ణాగార్డెన్స్, లలితానగర్ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ఎంపవర్ మెంట్ ఇన్ అడాలసెన్స్ కార్యక్రమాన్ని యునిసెఫ్ నిర్వహించింది. శిక్షణ పొందిన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి సర్టిఫికెట్లు అందజేశారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎన్.శారద, కె.గీతాంజలి, ఏహెచ్‌డి పుష్పలత, ఎస.పద్మావతి, జె.కవిత, పీడీ కిరణ్మయి పాల్గొన్నారు.

**మొక్కలతో పర్యావరణ రక్షణ**

**అల్లిపురం:** ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని.. చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ అని జిల్లా అటవీశాఖాధికారి పి.నాగేశ్వరరావు అన్నారు. డాబాగార్డెన్స్‌లోని రవీంద్రభారతి స్కూల్‌లో పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పాఠశాల జనరల్ మేనేజర్ వసంత, జోనల్ డీన్ రమ్మ, డివిజనల్ డీన్ శ్రీదేవి, హెచ్ఎం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థులు

సాక్షి Sat, 06 July 2019
https://epaper.sakshi.com/c/41105623

## RYALLY ON PROTECTION OF PLANTS IN VANAMAHOTSVAM 2019

# మహిళా కళాశాలలో వన మహోత్సవ ర్యాలీ




వనమహోత్సవం ర్యాలీలో పాల్గొన్న
ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

**డాబాగార్డెన్స్ , జూలై 7 :** విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో బోటనీ విభాగం, గ్రీన్‌క్లబ్, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఆదివారం వన మహోత్సవ వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి వృక్షాల ఆవశ్యకత, చెట్లను పరిరక్షించుకోవడం వలన కలిగే లాభాలపై అవగాహన కలిగించారు. ర్యాలీలో బోటనీ విభాగాధిపతి పద్మావతి, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్లు శారద, గీతాంజలి, ఏహెచ్‌డీ పుష్పలత, ఎన్‌సీసీ సమన్వయకర్త సుధ, కవిత, పద్మప్రియ , వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 08 July 2019
https://epaper.andhrajyothy.com/c/411

**SWACHHATHA PAKWADA AWARENESS PROGRAM 2019**

# మహిళా కళాశాలలో 'స్వచ్ఛ పఖ్వాడా' బెలూన్ ఆవిష్కరణ



బెలూన్ ఆవిష్కరిస్తున్న శోభారాణి, పెట్రోలియం కంపెనీ ప్రతినిధులు

**డాబాగార్డెన్స్:** విశాఖ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం స్వ చ్ఛ పఖ్వా డాలో భాగంగా ఇండియన్ స్ట్రేటజిక్ పెట్రోలియం రిజర్వ్స్, పె ట్రోలియం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అవగాహన సదస్సును సం యుక్తంగా నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా కళాశాల ఆవరణ లో బె లూన్‌ను ఆవిష్కరించారు. కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ ఎస్.శో భారాణి, ఇం డియన్ స్ట్రేటజిక్ పెట్రో లియం కంపెనీ డీజీఎం కె. వి.రావు, చీఫ్ మేనేజర్ టి.దివాకర్, పి.రాంబాబు, కె.వి.ఆర్.కె.రాజు ఆవిష్కరించారు. ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.గీతాంజలి, ఎన్సీసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.సుధ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.రమణారెడ్డి, పి.పద్మప్రియ, డాక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు.

సాక్షి Thu, 11 July 2019
https://epaper.sakshi.com/c/41286268

# VISAKHA GOVT.DEGREECOLLEGE for WOMEN

**SWACHHATHA PAKWADA AWARENESS PROGRAM 2019**

# స్వచ్ఛతపై సదస్సు



విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్, సంస్థ ప్రతినిధులు

డాబాగార్డెన్స్: నగరంలోని విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్విజ్‌పోటీల విజేతలకు శుక్రవారం బహుమతుల ప్రదానం జరిగింది. 'ఏ క్లీన్ నేషన్ ఈజ్ హెల్తీ నేషన్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ డీజీఎం కేవీరావు, చీఫ్ మేనేజర్లు దివాకర్, కేవీఆర్‌కే రాజు పాల్గొని స్వచ్ఛతా పక్వాడపై విద్యార్థినులకు వివరించారు. విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి, ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎన్.శారద, కె.గీతాంజలి, ఏహెచ్‌డీ పుష్పలత, ఆర్.కిరణ్మయి పాల్గొన్నారు.

సాక్షి Sat, 13 July 2019
https://epaper.sakshi.com/c/41341767

# VISAKHA GOVT.DEGREECOLLEGE for WOMEN

**SWACHH BHARAT ACTIVITIES 2019**

## ఎన్ఎస్ఎస్ వలంటీర్ల స్వచ్ఛతా ర్యాలీ

డాబాగార్డెన్స్: నగరంలోని విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా పక్వాడాలో భాగంగా సోమవారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు-1,2,3, స్వచ్ఛ భారత్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి ప్రారంభించారు. కళాశాల దత్తత గ్రామాలైన లలితానగర్, కృష్ణాగార్డెన్స్, చాకలిపేట తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎన్.శారద, కె.గీతాంజలి, ఏహెచ్‌డీ పుష్పలత, స్వచ్ఛ భారత్ కమిటీ కన్వీనర్లు ఆర్.కిరణ్మయి, ఎస్.పద్మావతి పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

వార్త
Tue, 16 July 2019
https://epaper.vaartha.com/c/41451189

# VISAKHA GOVT.DEGREECOLLEGE for WOMEN




## 'విజనరీ విమెన్' పై జాతీయ సదస్సు రేపు


కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 12న 'విజనరీ విమెన్' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యూఢిల్లీకి చెందిన తేజస్వి అస్తిత్వ ఫౌండేషన్ సహకారంతో ఈ సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. శాంతి, అహింస, సమానత్వం, న్యాయసాధనలో కృషి చేసిన, దూర దృష్టి గల మహిళల గొప్పతనం గురించి చర్చ జరుగుతుందన్నారు.

సదస్సుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు, విద్యావేత్తలు, సాహిత్యవేత్తలు, సామాజిక కార్యకర్తలు హాజరవుతున్నారని కార్యక్రమ నిర్వాహకులు డి.ఎన్.శ్రీవాస్తవ తెలిపారు. సెమినార్‌కు సంబంధించిన మరిన్ని వివరాలకు ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ కర్రి సుధను 8309739377 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు.